RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి120 పేజీలు 04 మంగళవారం14అక్టోబర్2025



## రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తేవాలి

మన సాక్షి గొంతుక డెస్క్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి వంద రోజులు పూర్తి చేసుకున్న ఈ సందర్భంలో తన ప్రయాణాన్ని ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ ఎన్.రామచందర్‌రావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకున్నారు.పార్టీకి కార్యకర్తలే పునాది అంటూ భుజాలు కాయలు కాసేలా జెండాలు మోసి పార్టీని అధికార పీఠం వైపు తీసుకుపోయేందుకు కార్యకర్తలు చేస్తున్న కృషి తనకు తెలుసునన్నారు. కార్యకర్తల కఠోర శ్రమలో తానూ భాగమేనని, ఒక కార్యకర్తగా పార్టీలో ప్రయాణం ప్రారంభించి, అందరి ఆశీర్వాదంతో ఈరోజు రాష్ట్ర అధ్యక్షుడిగా మీ ముందున్నానని అన్నారు

## రాజన్న దర్శనం ఎల్ఈడీ స్క్రీన్‌లలోనే



మన సాక్షి గొంతుక డెస్క్ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో తాత్కాలిక ఏర్పాట్లు చేపట్టినట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు.ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా స్వామి వారి దర్శనాన్ని భక్తులు పొందేలా చర్యలు తీసుకున్నారు. అర్చకులు, వేదపండితుల సూచనల మేరకు ఈ తాత్కాలిక దర్శన ఏర్పాట్లను అమలు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు ఈ సౌకర్యం కొనసాగుతుందని తెలిపారు. దేవాదాయ శాఖ సమాచారం ప్రకారం, భక్తుల కోసం అర్జిత సేవలు కూడా తాత్కాలికంగా అందుబాటులో ఉండనున్నాయి. ప్రత్యేక సేవలు, ప్రసాదాల పంపిణీ, వసతి సదుపాయాలను కూడా తాత్కాలికంగా ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా, రాబోయే మేడారం జాతరకు వచ్చే భక్తులు కూడా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## చర్లపల్లి జైలు దేశానికి ఆదర్శం

మన సాక్షి గొంతుక డెస్క్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. మహిళా ఖైదీల పిల్లలను ప్రైవేట్ స్కూళ్లలో చదవిస్తూ ఫీజులను కూడా జైళ్ల శాఖ చెల్లించడం గొప్ప విషయమని కొనియాడారు.. ఈ విషయంలో జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా విజన్‌ను అభినందించకుండా ఉండలేమన్నారు. కస్టడీ-కేర్-కరక్షన్‌కు సౌమ్య మిశ్రా నిజమైన ఆచరణ రూపమిస్తున్నారని ప్రశంసించారు. ఖైదీల కోసం ఏర్పాటు చేసిన ఇండస్ట్రీలు, వారు తయారు చేస్తున్న ఉత్పత్తులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత గోశాలను సందర్శించారు. గోవులకు స్వయంగా తన చేతితో మేత తినిపించారు. ఒక లేగ ఆవుకు 'కృష్ణ' అని నామకరణం చేశారు. జైలు ఆవరణలో ఏర్పాటు చేసిన రిక్రియేషన్ క్లబ్, బంతి పూల వనాన్ని సందర్శించారు. తేనెటీగలతో తేనె ఏ విధంగా తీస్తున్నారో కళ్లారా వీక్షించారు.



## అమరావతిలో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ



మన సాక్షి గొంతుక డెస్క్ అమరావతిలో ప్రభుత్వం అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీని నిర్మించబోతున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు.పోలీస్ వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ వంటి క్రీడా కార్యక్రమాలు పోలీస్ శాఖలోని క్రీడా సామర్థ్యాన్ని, శిక్షణ, పరస్పర సహకారాన్ని ప్రతిబింబించేందుకు గొప్ప వేదికగా నిలుస్తాయన్నారు.

## అమరావతి రాజధానికి తొలి శాశ్వతం



మన సాక్షి గొంతుక డెస్క్ అమరావతిలో తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి అథారిటీ సీఆర్డీయే కొత్త ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించారు. అమరావతికి సంబంధించి ఇది తొలి శాశ్వత భవనంగా చెప్పుకోవాల్సి ఉంటుంది. అమరావతిలో ఇప్పటికే కట్టడాలు కొన్ని ఉన్నా అవన్నీ తాత్కాలికమే అని గత ప్రభుత్వం చెప్పిన నేపథ్యం ఉందిఅధికారంలోకి వచ్చిన పదహారు నెలల వ్యవధిలోనే ఒక భారీ పర్మనెంట్ నిర్మాణం పూర్తి అయి ప్రారంభం కావడం మాత్రం ఒక విధంగా అమరావతి రాజధానికి సంబంధించి కీలక పరిణామంగానే చూస్తున్నారు. దాంతో ఈ విధంగా అమరావతి విషయంలో కూటమి ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకుంది అని అంటున్నారు.

## ఇద్దరు మంత్రులు సమ్మక్క సారక్కలు

మన సాక్షి గొంతుక డెస్క్ శ్రీనివాస్ రెడ్డి అంటే ఏంటో అందరికీ తెలుసు" అంటూ తాను పారదర్శకంగా వ్యవహరిస్తానని తెలిపారు. సమ్మక్క సారక్క జాతర అభివృద్ధి పనులు మాస్టర్ ప్లాన్ ప్రకారం జరుగుతున్నాయని, రూ.211 కోట్ల నిధులు ఇప్పటికే కేటాయించామని వెల్లడించారు మంత్రి పొంగులేటి. భక్తుల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ఆధునీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు.తనపై సహచర మంత్రులు ఫిర్యాదులు చేశారన్న వార్తలను ఆయన ఖండించారు. "నామీద ఫిర్యాదు చేయడానికి అసలు ఏముంది? ఎవరైనా చేస్తే అది నిజం కాదని నమ్ముతున్నా" అని పేర్కొన్నారు. సీతక్క, సురేఖ ఇద్దరు మంత్రులు సమ్మక్క సారక్కలాగా పనిచేస్తున్నారు. జాతర కోసం మేము అందరం కట్టుబడి ఉన్నాం అని తెలిపారు





### నూతన వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి

## ఫౌండేషన్ చైర్మన్ పాండన్న

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల మండలం హాలియ మున్సిపాలిటీ పరిధిలోని,అంగడి బజార్ నందు గల సుమంగళి ఫంక్షన్ హాల్ లో కొంపల్లి వాస్తవ్యులు అయినటువంటి లింగాల లక్ష్మయ్య - లక్ష్మమ్మ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా రిసెప్షన్ వేడుకల్లో హాజరై నూతన వధూవరులు వాణి ప్రసన్న- సురేందర్ లను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్నవీరితో పాటు ఈ కార్యక్రమం లో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, పెద్దవూర మాజీ ఉప సర్పంచ్ మట్టపల్లి ప్రదీప్ రెడ్డి,శిల్గాపురం మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్,వెంకన్న,రమేష్ చారి,గజ్జల శివారెడ్డి,అనుముల మురళి,విజయ్, షేక్ అబ్దుల్ కరీం మరియు కొంపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి మండల జడ్పీటిసి అభ్యర్థి దేవి లక్ష్మీ నరసయ్య అనే నేను హామీ ఇస్తున్నాను



మన సాక్షి గొంతుక గోదావరిఖనిపాలకుర్తి మండలం. కన్నాలప్రజల అభివృద్ధే నా లక్ష్యం సేవే నా ధర్మం" గ్రామాభివృద్ధి ప్రాధాన్యంప్రతి గ్రామంలో మంచినీటి, రహదారి, విద్యుత్ సదుపాయాల మెరుగుదల.వీధి దీపాలు, కాలువలు, సీసీ రోడ్లు పూర్తి చేయడం.యువతకు అవకాశాలుయువత కోసం స్వయంఉపాధి, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు.క్రీడా ప్రోత్సాహం కోసం గ్రామస్థాయిలో యూత్ క్లబ్బులు, గ్రౌండ్ల అభివృద్ధి.మహిళల సాధికారతమహిళా సంఘాలకు సహకారం, స్వయం ఉపాధి ప్రోత్సాహం.స్వయంసహాయ సంఘాలకు నిధులు, శిక్షణా కార్యక్రమాలు.విద్యా మరియు ఆరోగ్య సదుపాయాలుప్రతి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆంగన్వాడీ, పాఠశాల సదుపాయాల మెరుగుదల.పేద విద్యార్థులకు విద్యా సహాయం, స్కాలర్షిప్‌లు.రైతుల కోసం ప్రత్యేక హామీలుబోర్‌వెల్ మరమ్మతులు, పంట నీటి సదుపాయాల విస్తరణ.రైతు ఉత్పత్తులకు సరైన ధర, రవాణా సౌకర్యాలు.ప్రతి కుటుంబానికి సహాయంప్రభుత్వ పథకాలు అందరికీ చేరేలా డోర్ టు డోర్ సర్వీస్.పింఛన్లు, హౌసింగ్, గ్యాస్ కనెక్షన్, రేషన్ కార్డు వంటి పథకాలలో సహకారం.స్వచ్ఛమైన గ్రామం ఆరోగ్యమైన ప్రజలుగ్రామ శుభ్రత, చెత్త నిర్వహణ, చెట్ల నాటడం కార్యక్రమాలు.

# బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడేది బిజెపి బిఆర్ఎస్ పార్టీలే...




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 13 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బీసీల 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకున్న అసలైన ముద్దాయిలు బిజెపి బిఆర్ఎస్ లే అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు.సోమవారం నాడు హైదరాబాద్ లో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో బీసీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణన జరిపి డెడికేటెడ్ కమిటీ సిఫారసుల ఆధారంగా స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లు శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదింపజేసి గవర్నర్ కు రాష్ట్రపతికి ఆమోద%శీ% కోసం పంపగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆ బిల్లు ఆమోదించకుండా అడ్డుకున్నదని అందుకు బిఆర్ఎస్ వత్తాసు పలికిందని అందుకోసమే వారు ఈ కేసులో ఇంప్లీడ్ కాలేదని ఆయన ఆరోపించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాకుండా హైకోర్టు స్టే ఇవ్వడం పట్ల బిజెపి బిఆర్ఎస్ లు సంతోషంగా ఉన్నారని, తమ పార్టీ మరియు తమ ప్రజా సంఘాలు బీసీల అభ్యున్నతి కొరకు పాటుపడతాయని గత 11 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కులగణన చేపట్టకుండా ఏకాభిప్రాయ సాధన వంకతో వాయిదా వేస్తూ వస్తున్నారని, ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం కులగణన చేపట్టి బిల్లు ఆమోదించాలని కోరినప్పటికీ కేంద్రంలో అధికారాన్ని ఉపయోగించుకొని అడ్డుకున్నదని అలాగే రాష్ట్ర గవర్నర్ ను కూడా బిజెపి పార్టీ నియమించింది కాబట్టి గవర్నర్ కూడా ఆమోదం వేయకుండా కాలయాపన చేస్తున్నారని ఈ విషయాన్ని బీసీలంతా నిశితంగా గమనించాలని తగు సమయంలో సరైన రీతిలో బిజెపికి బీఆర్ఎస్ కు బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టుకు వెళ్లి అప్పీలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని అక్కడ తప్పనిసరిగా వెసులుబాటు దొరుకు తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.ఈనెల 17న బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని అన్ని మండల,, నియోజకవర్గ,, జిల్లా కేంద్రాల్లో ఈ నిరసన ప్రదర్శనలు రాజకీయాలకతీతంగా బీసీలంతా పాల్గొనాలని ఆయన కోరారు. ఆయన వెంట బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి వెంకటేశ్వరరావు మాజీ ప్రధాన కార్యదర్శి ఆర్ పాండు రంగాచారి గీతా పనివారల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిజె సాయిల్ గౌడ్ మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధీటి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



### పలు గ్రామాలను సందర్శించిన

## మనాలి ఠాకూర్

మన సాక్షి గొంతుక గోదావరిఖని పెద్దపెల్లి జిల్లా అంతర్గాం మండలం.శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ అంతర్గాం మండలంలోని పలు గ్రామాలను సందర్శించారు.

సందర్శన సందర్భంగా గ్రామ ప్రజలతో ఆత్మీయంగా మమేకమై, వారి సమస్యలు, అవసరాలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనం చేరేలా కృషి చేస్తామని తెలిపారు.మహిళలు, యువత, రైతులు, పెద్దలతో సమావేశమై గ్రామాభివృద్ధి, మహిళా సాధికారత, విద్య, ఉపాధి అవకాశాలపై చర్చించారు.ప్రజల సంక్షేమమే తమ కుటుంబం యొక్క ప్రధాన లక్ష్యమని, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మార్గదర్శకత్వంలో ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని వారు అన్నారు.

### మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన

## బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండల కేంద్రము వాస్తవ్యులుఅయినటువంటి మృతుడు పాకాల బాలకృష్ణ కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించి ఆర్థిక సహాయం చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి,పెద్దవూర తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్,పెద్దవూర తాజా మాజీ ఉప సర్పంచ్ మట్టపల్లి ప్రదీప్ రెడ్డి,చలకుర్తి సల్లా అంజిరెడ్డి,ఆరెగంటి రమేష్,గడ్డం మధు,గజ్జల శివారెడ్డి,అనుముల మురళి,విజయ్,రమేష్ చారి,అనిల్ మరియు పెద్దవూర ఉదయ్ యూత్ తదితరులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ కవర్లు వాడితే కఠిన చర్యలు తప్పవు:

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): ప్లాస్టిక్ కవర్లు పాడితే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ యోగేష్ అన్నారు. సోమవారం శంకర్‌పల్లి పట్టణ పరిధిలోని కూరగాయల, పండ్ల, పూల మార్కెట్ వ్యాపారస్తులకు మున్సిపల్ సిబ్బంది ప్లాస్టిక్ కవర్లు వాడొద్దని అవగాహన కల్పించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించ బడిందని, నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. రోడ్డుపై అడ్డంగా దుకాణాలను పెట్టొద్దని, ట్రాఫిక్ ఇబ్బంది కలిగించవద్దని సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ అంజన్ కుమార్, సానిటరీ ఇన్ స్పెక్టర్ ఆనంద్, వార్డ్ ఆఫీసర్లు ఉన్నారు.

### అసెంబ్లీ తొలి స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి

## జన్మదిన వేడుకలు




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): తెలంగాణ రాష్ట్ర తొలి సభాపతి, మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూధనాచారి జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివ ప్రకాష్ సోమవారం చైతన్యపురి డివిజన్ లోని బాబు కాంప్లెక్స్, ప్రభాత్ నగర్ లోని శ్రీ మల్లికార్జున ఓల్డ్ ఏజ్ హోం లో వృద్ధులతో కేక్ కట్ చేయించి, వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివ ప్రకాష్ మాట్లాడుతూ ఆయనకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ఇచ్చి రానున్న రోజుల్లో మధుసూదనాచారి మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సిరెడ్డి, సుధాకర్, భాశెట్టి అజయ్ కుమార్, గంగబోని రవి యాదవ్, బ్రహ్మచారి, సల్వా చారి, రాకేష్, సంతోషం, సాయి శైలేష్, కళ్యాణ్, ప్రవీణ్, మహేష్, సుబ్బు, ప్రవీణ్ చారి, గణేష్, గానీ, పవన్ గౌడ్, వల్లీ, ఆసిఫ్, టోనీ, రిషి గౌడ్ పాల్గొన్నారు.

# పూరన్ కుమార్ అత్యంత ప్రతిభావంతుడు

# డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క





మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్చండీగఢ్‌లో ఆత్మహత్య చేసుకున్న దళిత ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ కుటుంబాన్ని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పరామర్శించారు.పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అధికారి అమనీత్ గిల్‌ను మరియు కుటుంబ సభ్యులను ఓదార్చిన భట్టి విక్రమార్క,ఆత్మహత్యకు దారితీసిన పరిణామాలపై వివరాలు తెలుసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం పూరన్ కుమార్ కుటుంబానికి అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.భట్టి విక్రమార్క పూరన్ కుమార్ కుటుంబ సభ్యులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఫోన్‌లో మాట్లాడించారు.సీఎం రేవంత్ రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి,అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.హర్యానా చీఫ్ సెక్రటరీ అనురాగ్ రస్తోగితో కూడా భట్టి విక్రమార్క మాట్లాడి,సూసైడ్ నోట్ ఆధారంగా ఎంత పెద్ద అధికారులు ఉన్నా,వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.తరువాత మీడియాతో మాట్లాడిన భట్టి విక్రమార్క తెలిపారు పూరన్ కుమార్ అత్యంత ప్రతిభావంతుడు,ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్,ఐఐఎం అహ్మదాబాద్‌లో చదివిన మేధావి. ఉన్నతాధికారుల కుల వివక్ష, వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర ఆవేదన కలిగించే విషయం. ఆయన సూసైడ్ నోట్‌ను డైయింగ్ డిక్లరేషన్‌గా పరిగణించాలి.ఘటన జరిగి ఇన్ని రోజులు గడిచినా హర్యానా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం.పూరన్ కుమార్ కు వృద్ధ తల్లిదండ్రులు,చిన్న పిల్లలకు రక్షణ కల్పించి,న్యాయం చేయాలి.కుల వివక్షకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.మా తెలంగాణ ప్రభుత్వం బాధిత కుటుంబానికి అండగా ఉంటుంది.ఈ సందర్భంగా ఏఐసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మరియు ఝూర?ండ్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ కొప్పుల రాజు, చండీగఢ్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ హెచ్.ఎస్.లక్కీ,మీడియా అడ్వైజర్ భూపేంద్ర సింగ్ బూర,పర్దీప్ నర్వాల్,దీపక్ లుభానా,జస్ప్రీత్ సింగ్,రాజ్ దీప్ సిద్ధు,ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టాన్ని

# పౌర సమాజం కాపాడుకోవాలి...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 13 హైదరాబాద్ సమాచార హక్కు చట్టాన్ని రక్షించుకొని అమలు చేసుకోవాల్సిన బాధ్యత పౌర సమాజానిదీనని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి అన్నారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం ఆవిర్భావ వేడుకలు రవీంద్ర భారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సమాచార హక్కు చట్ట తెలంగాణ కమిషనర్ పి.వి శ్రీనివాస్ సమాచార హక్కు చట్టం కమిషనర్ దేశాల.భూపాల్ మాజీ జడ్జి సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది నేరెళ్ల మల్యాద్రి హైకోర్టు అడ్వకేట్ ఏవి నరసింహారావు సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డా చంటి ముదిరాజ్ తమిళ్ తెలుగు హీరో టీ మా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఏ కిరణ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు. సూర స్రవంతి జ్యోతి ప్రజ్వలన చేసి ఆవిర్భావ వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సుర స్రవంతి మాట్లాడుతూ అనేకమంది త్యాగాల ఫలితంగానే సమాచార హక్కు చట్టం ఏర్పడిందని తెలిపారు. సమాచార హక్కు చట్టం అమల్లో అధికారులు పారిదర్శికంగా పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతి జిల్లాలకు వెళ్లి సమస్యలను పరిష్కరిస్తామన్నారు సమాచార హక్కు చట్టం ఏర్పాటు నేటికీ 20 సంవత్సరాలు అయినా కూడా ప్రజల్లో అవగాహన లేదని సూర స్రవంతి తెలిపారు గత ప్రభుత్వం సమాచార కమిషనర్లను నియమించక పోవడం ద్వారా 18 వేల అప్పీలు పెండింగ్ లో ఉన్నాయని వివరించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంచి నిర్ణయాన్ని తీసుకుని సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయడం జరిగిందన్నారు నాలుగు నెలల్లోనే అనేక జిల్లాలలో కమిషనర్లు పెండింగ్ లో ఉన్న కేసులు మీపరిష్కరించారూ అని వివరించారు ఇంకా సమాజంలో ఎంతో మార్పు తీసుకురావాలని సూర స్రవంతి అన్నారు.కొంతమంది ఉద్యోగులకు సమాచార హక్కు చట్టం పైన అవగాహన లేకపోవడం ద్వారా సరి అయిన సమాధానం రావడంలేదని ప్రజలకి నమ్మకం పోతుందన్నారు చట్టంలో సంస్కరణలు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డా చంటి ముదిరాజ్ అధ్యక్షత వహించారు. జాతీయ కార్యదర్శి మల్లం వెంకటేష్ గౌడ్ జాతీయ ఉపాధ్యక్షులు గోపినాదం కట్టెకుల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రాఘవేందర్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి యారా కార్తీక్ రెడ్డి చింతల కృష్ణ కందే సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# చెక్కుచెదరని కార్యకర్తల

# మనోబలంతో పార్టీ పునర్ వైభవం




మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కృషి అంకితభావం వల్లనే తెలంగాణలో 188000 సభ్యత్వాలు నమోదు చేయగలిగామని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు,మాజీ యంయల్‌ఏ బక్కని నర్సింహులు పేర్కొన్నారు.మధిర నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో జరిగిన ఖమ్మం టిడిపి పార్లమెంటరీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.గత ప్రభుత్వ హయాంలో ఆర్థికంగా దివాళా తీసిన ఆంధ్ర ప్రదేశ్ ను చంద్రబాబు ప్రస్తుతం గాడినపెట్టే పనిలో వున్నారని, త్వరలోనే తెలంగాణపై కూడా దృష్టి పెడతారని చెక్కు చెదరని కార్యకర్తల మనోబలంతో పార్టీ పునర్వైభవం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు.రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి,తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు నున్నా నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో టిడిపి అధికార ప్రస్థానం ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభం కావాలని ఆ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.సభకు అధ్యక్షత వహించిన ఖమ్మం పార్లమెంటరీ టిడిపి కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ సత్తుపల్లిలోని కొన్ని మండలాలు, ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని డివిజన్లు మినహా జిల్లా వ్యాప్తంగా పార్టీ కమిటీలను నియమించామని,మిగిలిన వాటికికూడా త్వరలో నియమిస్తామని చెప్పారు.రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాపా కృష్ణ మోహన్,రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్ బాబు, టిడిపి లీగల్ సెల్ బాధ్యులు మల్లెంపాటి అప్పారావు,మధిర పట్టణ టిడిపి అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు మాట్లాడారు. ఐటిడిపి రాష్ట్ర బాధ్యులు వేమూరి సునీల్,తెలుగుయువత రాష్ట్ర బాధ్యులు యలమంచిలి శివ, మండలాల టిడిపి అధ్యక్షులు దోమందుల సామేలు,మార్నీడి పుల్లారావు,చెరుకూరి చలపతిరావు,నున్నా తాజుద్దీన్, నాయకులు వంగాల రామకోటి, చట్టు వెంకటేశ్వర్లు,మేడా వెంకటేశ్వరరావు,చెరుకూరి కృష్ణారావు,ఐటిడిపి అనుమోలు సతీష్,గద్దల ప్రకాశరావు,చటారి ముసలి,వాసిరెడ్డి ప్రకాశరావు, వాసిరెడ్డి ఉపేంద్ర,వేల్పుల కొండ,వినుకొండ కృష్ణమూర్తి, యడవల్లి నాగభూషణం, నాగులంచ శ్రీనివాసరావు,మహిళా విభాగం బాధ్యులు కోనేరు రాణి,మేడేపల్లి రాణి,రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఇటీవల స్వర్గస్తులైన టిడిపి సీనియర్ కార్యకర్త పోతినేని వరమ్మకి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వరమ్మ స్వగృహంలో జరిగిన దశదిన కార్యక్రమంలో నాయకులు పాల్గొని వరమ్మ కుటుంబ సభ్యులకు సంఘీభావం ప్రకటించారు.



# దేశంలో మొట్ట మొదటి

# ఓటు చోర్ కాంగ్రెస్

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మధిర భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మధిర టౌన్ అధ్యక్షుడు శివరాజు సుమంత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూదేశంలో రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ విధానం దొంగే, దొంగ- దొంగ, అన్న రితిగా ఉంది అని దేశంలో మొట్టమొదటి ఓటు చోర్ కాంగ్రెస్ పార్టీదని అని,స్వతంత్ర భారతంలో మొదటి ప్రధానిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ ని ప్రధాని గా అందరు ప్రతిపాదిస్తే,నెహ్రూ ప్రధాని గా ఓటు చోర్ చేసిన చరిత్ర కాంగ్రెస్ ది. భారత రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి ప్రజలు ఎన్నుకున్న రాష్ట్ర ప్రభుత్వాలను కులాదోసిన చరిత్ర కాంగ్రెస్ ది.జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలవడం కోసం,దొంగ ఓటర్ ఐడిలను పంపిణి చేస్తూ,ఒకే ఇంటి పేరుతో 43 ఓట్లు పైగా నమోదు అయినా,తెలంగాణ లో నోరు విప్పని కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీది అని అన్నారు.అలాగేరాజ్యాంగం బద్ధంగా పాలన చేస్తూ ప్రపంచంలో భారతదేశన్ని విశ్వ గురువుగా చేస్తున్న బీజేపీ పైన మోడీ పైన అక్కసుతో దేశం పరువు తీయాలని చూస్తున్న రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని గుర్తుంచుకోండి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కుంచం కృష్ణారావు,జిల్లా నాయకులు చిలువేరు సాంబశివరావు,జిల్లా కౌన్సిల్ మెంబర్ పాపట్ల రమేష్ పాల్గొన్నారు.



# కూరెళ్ల లో అకాల వర్షానికి

# నీట మునిగిన ఇండ్లు

అక్టోబర్13 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండలం కూరెళ్ళ గ్రామం లో రాత్రి కురిసిన అకాల వర్షానికి పలువురు ఇండ్ల లోకి నీళ్లు రావడంతో నీట మునిగినావి, బాధితులైన బెజ్జంకి అండమ్మ,ఎం డి మైవెల్లి,బోయిని చిన్న సత్తయ్య, ఇంట్లోకి నీరు రావడంతో అనేక ఇబ్బందులకు గురైనారు,విషయం తెలుసుకున్న కూరెళ్ళ గ్రామ నాయకులైన తాజా మాజీ వైస్ ఎంపీపీ పద్మ పాపయ్య,తాజా మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భాషబోయిన సత్యనారాయణ,ఘనగాని శ్రీను, కూరెల్ల సోమయ్య,కొమ్ము సురేష్, కూరెళ్ల జిపిఓ అయిన వీరయ్య కు సమాచారము అందించారు, అనంతరం నీట మునిగిన ఇండ్లను సందర్శించి వారికి ప్రభుత్వం వెంటనే ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు,

## పాలమాకుల కాలనీ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే

# ప్రకాష్ గౌడ్ హామీ



మన సాక్షి గొంతుక.శంషాబాద్పాలమాకుల గ్రామంలోని కళబాయి బస్తీ వాసులు సోమవారం ఉదయం మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీ రాజు ముదిరాజ్‌తో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కాలనీలో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న డ్రైనేజీ, మురుగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. వారి వినతిపై తక్షణం స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నిధులు మంజూరు చేసి సమస్య పరిష్కారానికి పనులు త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు గుడాల ఇందిరా కృష్ణయ్య గౌడ్, కొడావత్ సరితా రవీందర్ నాయక్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు కోటేశ్వర్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు మనోజ్ కుమార్, ఉత్తమ్, కాలనీ వాసులు వెంకన్న పంతులు, బోయ చెన్నయ్య, సారా బాలరాజు, చెవుల సురేష్, కావలి మల్లేష్, నీళ్ల శ్రీనివాస్, బోయ రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కార్యక్రమం విజయవంతమైంది.

# మధ్య దళారులతో రైతులు మోసపోవద్దు తాసిల్దార్ శివప్రసాద్




చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు అక్టోబర్ 13వడియారంలో సొసైటీ ఆధ్వర్యంలో సెంటర్ ప్రారంభించిన తాసిల్దార్చేగుంట. మధ్యధలార్ల తో రైతులు మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం తూకం చేయాలని శివప్రసాద్ తెలిపారు. సోమవారం రోజు చేగుంట సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ అయిత రఘురాములు,ఎంపీడీవో చిన్నారెడ్డి, ఏవో హరిప్రసాద్ లతో కలసి ప్రారంభించిన తహసిల్దార్ శివప్రసాద్ మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని తేమ 17% మించకుండా చూడాలని, అదేవిధంగా తాలు పెల్లలు లేకుండా ధాన్యాన్ని సెంటర్ కు తీసుకురావాలని తెలిపారు. రైతులు తన వెంట పట్టా పాసుబుక్కు, ఆధార్ కార్డ్, బ్యాంక్ ఖాతా పాస్ బుక్కు ను తీసుకురావాలని తెలిపారు. ధాన్యం ఎ గ్రేడ్ కు 2389 రూపాయలు, సాధారణ రకానికి 2369 రూపాయలు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందని తెలిపారు. రైతు తమ ధాన్యాన్ని తూకం చేసిన అనంతరం ఆన్లైన్లో నమోదు కాగానే వారి ఖాతాల లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని తాసిల్దార్ తెలిపారు. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభంలో తాసిల్దార్ శివ ప్రసాద్,ఎంపీడీవో చిన్నారెడ్డి, వ్యవసాయ అధికారి హరిప్రసాద్, సొసైటీ చైర్మన్ రఘురాములు, సీఈవో సందీప్, ఆర్ ఐ సంతోష్, జి పి ఓ భాస్కర్, డైరెక్టర్లు రాములు, కుమార్, బలరాం, సిబ్బంది లక్ష్మణ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు

# మ్యాథ్స్ లెక్చర్ కోసం విద్యార్థినుల నిరసన.



చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు అక్టోబర్ 13చేగుంట: ఆరు నెలలుగా గణిత లెక్చరర్ రావడం లేదని చేగుంట గిరిజన స్పోర్ట్స్ గురుకుల విద్యార్థినులు సోమవారం ఉదయం గాంధీ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ.. జూనియర్ కళాశాల రెండో సంవత్సరం చదువుతున్న తమకు ఆరు నెలలుగా గణితంబోధించడం లేదన్నారు.భవిష్యత్తు పై భయంతో రాస్తారోకో చేస్తున్నట్లు తెలిపారు. గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు గణితం బోధించేలా చర్యలు తీసుకుంటామని విద్యార్థినిలకుహామీఇవ్వడంతోనిరసన విరమించారు.

# బాధితునికి సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి అందజేత



BEERLA ILAIAH B.A.
M.L.A. 97 - Alair Assembly Constituency
GOVERNMENT WHIP
Telangana Legislative Assembly

Residence:
3-155/1, Sriram Nagar,
Yadagirigutta - 508 115,
Dist. Yadadri Bhongir
M : +91 9866652347
E-mail: beerlailaiah@gmail.com

Token No.12357/TLOC/2025

To
Sri A. Revanth Reddy Garu,
Hon'ble Chief Minister,
Govt. of Telangana State,
Hyderabad.

Lr. No: 123/Govt.Whip/97-AAC/LOC/2025, Dated: 10.10.2025

Respected Sir,
I am here with submitting the Medical Estimate of Mr/Mrs Panuganti Bala Gangadhar S/o. Bhadraiah wherein he/she has requested for sanction of Letter of Credit (LOC) from CM Relief fund as he/she has to undergo treatment and the details are as follows:

| | | |
|---|---|---|
| 1. | Name of the Patient/Beneficiary | PANUGANTI BALA GANGADHAR |
| 2. | Father/Husband Name | BHADRAIAH |
| 3. | Age | 47 Years |
| 4. | Address | #9-103, NTR Nagar, Athmakur(m)(v) |
| 5. | Name of the Disease | Myasthenia Graves |
| 6. | Name of the Hospital | NIZAM'S INSTITUTE OF MEDICAL SCIENCES-PANJAGUTTA |
| 7. | Estimated Amount | Rs. 5,00,000/- (Rupees Five Lakhs Only). |

Therefore, I humbly request the Hon'ble Chief Minister, Government of Telangana, Hyderabad to kindly sanction the maximum amount from the CM Relief Fund at an early date and do the needful.

Thanking you Sir,

Yours Sincerely,
(BEERLA ILAIAH)

అక్టోబర్13 మన సాక్షి గొంతుకఆత్మకూర్(ఎం)మండల కేంద్రంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రధాన అర్చకునిగా సేవలందిస్తున్న, పానుగంటి బాల గంగాధర్ అనారోగ్యంతో బాధపడుతూ అత్యవసర వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు, ఈ నేపథ్యంలో ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ప్రత్యేక చొరవ తీసుకుని 5,00,000/- రూపాయలు మంజూరు చేయించగా,చెక్కును గంగాధర్ కుటుంబానికి స్వయంగా అందజేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపేద,మధ్యతరగతి ప్రజలకు భరోసా కలిగించే మానవతా విలువల పాలన మా లక్ష్యం అనారోగ్య సమస్యల వల్ల ఎవరూ అప్పుల బారిన పడకుండా ఉండాలని, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది అని అన్నారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మెన్ గుండెగాని ఐలయ్య,సమయానికి సహకరించిన బీర్ల ఐలయ్యకు,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ గంగాధర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు,

# సుప్రీంకోర్టు చీఫ్ జడ్జిస్ బిఆర్ గవాయి పై దాడిని ఖండించిన.. రావుగళ్ల బాబు మాదిగ



(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 13:) ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు రావుగళ్ల బాబు మాదిగ మాట్లాడుతూ...సిజే గవై మీద జరిగిన దాడికి నిరసన ఎమ్మార్పీఎస్ నల్ల జెండాలతో దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన ర్యాలీ కలెక్టరేట్ ముందు ధర్నా సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి,ఆర్ గవాయి గపై దాడి చేసిన అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి.ఈ ఘటనపై లోతైన విచారణ జరిపి దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి శిక్షించాలి.దాడి ఘటనను సుమోటో గా స్వీకరించి నిందితులపై క్రిమినల్ కేసులు బుక్ చేసి కఠినంగా శిక్షించాలి.చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి మీద దాడి చేయడం అంటే న్యాయ వ్యవస్థ మీద రాజ్యాంగ స్ఫూర్తి మీద దాడి చేయడమే. గవాయి మీద జరిగిన దాడికి నిరసన ఎమ్మార్పీఎస్ నల్ల జండాలతో దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన ర్యాలీ కలెక్టరేట్ ముందు మహాధర్నా.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ నిందితుడు బూటు విసిరి వేయడాన్ని తేలిక తీసుకోవద్దని, బూటు కాకుండా అతని చేతిలో మరేదైనా మారణ ఆయుధం ఉంటే ఈ దాడి పరిస్థితి ఎంత తీవ్రంగా ఉండేదో అర్థం చేసుకోవాలని, పత్రికల్లో వచ్చిన వార్తలను అలాగే ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారమైన కథనాలు చూసి సుమోటోగా న్యాయస్థానాలు, పోలీసు వ్యవస్థ భావించి క్రిమినల్ కేసులు బుక్ చేసి శిక్షించాలని అన్నారు గవాయిపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, సమగ్రమైన విచారణ జరిపించాలని, ఇలాంటి ఘటన పునరావతం కాకుండా చూడాలని డిమాండ్ చేస్తూ మా పోరాటం ఆగదని, 17న దేశ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో మండల కార్యాలయాలను ముట్టడిస్తామని, 22న ఛలో హైదరాబాద్ తో భారీ నిరసన ప్రదర్శన ర్యాలీని చేపట్టి ఆందోళన నిర్వహిస్తామని, అనంతరం ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, చత్తీస్గడ్, పాండిచ్చేరి, డిల్లీ రాష్ట్రాల్లో ఆందోళన నిర్వహించి ఈ పోరాటాన్ని దేశవ్యాప్తంగా విస్తృతం చేస్తూ న్యాయ వ్యవస్థను, భారత రాజ్యాంగాన్ని దాడులకు పాల్పడే వ్యక్తులకు వ్యతిరేకంగా పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ పి రాష్ట్ర సీనియర్ నాయకులు బత్తిన సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బక్కని రవి మాదిగ, బొర్ర రవి మాదిగ, విహెచ్పిఎస్ శ్రీనివాస చారి, కొత్తూరు రమేష్ మాదిగ, ఐత రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు జుట్టు సతీష్ మాదిగ, ములి మహేష్ మాదిగ, పోతుగంటి శ్రీకాంత్ మాదిగ, నాగభూషణ్ మాదిగ, కిన్నెరి రాజు మాదిగ, తుడుం శ్రీనివాస్ మాదిగ, అబ్బు రమేష్ మాదిగ, మహేష్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ , సింగ్గదాసరి నరేష్ మాదిగ, ప్రేమ్ కుమార్ మాదిగ, ఇంటికల రాజు మాదిగ, మహేందర్ మాదిగ, శ్రీను మాదిగ మహేష్ మాదిగ తదితరులందరూ పాలుగోన్నారు



# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు

(మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 13:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కాంగ్రెస్ కు కంచుకోటగా మారుతుంది. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పర్యవేక్షణలో ఫ్యూచర్ సిటీ ఐకానిక్ గా నిలవటంతో ప్రజలు హస్తంపార్టీ వైపు మొగ్గుతున్నారు.ఇవాళ దాసర్లపల్లి గ్రామం నుంచి బీఆర్ఎస్ నాయకులు జంబుల శివరాంరెడ్డి సహా పలువురు నేతలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందూరి యుగంధర్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో భారీగా చేరారు.ఈ సందర్భంగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేఎల్ఆర్... పాత, కొత్త తేడా లేకుండా అందరికీ సమాన అవకాశాలు, గౌరవం కల్పిస్తామని చెప్పారు. ఫ్యూచర్ సిటీతో మహేశ్వరం %-% మహానగరంగా అభివృద్ధి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలిచి బహుమతిగా ఇద్దామని సూచించారు.భవిష్యత్ తరాలకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో కందుకూరు మండలం నాయకులు, మార్కెట్ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నేతలు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డులో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు

### వరి ధాన్యం ఆరబోసేందుకు స్థలం లేక ఇబ్బందులు

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం అక్టోబర్ 13 మన సాక్షి గొంతుకు న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలోని రైతు వ్యవసాయ మార్కెట్ లో ఎటు చూసినా పిచ్చి మొక్కలతో పేరుకుపోవడంతో రైతులకు తిప్పలు తప్పవా అంటూ సదర్ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి కోసి ధాన్యం అమ్మడానికి వ్యవసాయ మార్కెట్ కి తీసుకువస్తే ఎక్కడ పోయాలి ఉన్న కాస్త మార్కెట్ యార్డు సిసి పూర్తిస్థాయిలో లేకపోవడంతో వివిధ గ్రామాల నుండి వచ్చే దాన్యాన్ని పోసేందుకు వచ్చిన రైతులు ఎటు చూసినా పిచ్చి మొక్కలతో పెరుకపోయింది. అంటు ప్రభుత్వాలు మారిన రైతుల గోసలు మాత్రం మారవా అన్నట్లు కనిపిస్తుంది అన్ని రైతులు వాపోతున్నారు మార్కెట్ యార్డ్ అంటే ధాన్యంతో ఉండేది కానీ ఇక్కడేమో మందుబాబులకు అడ్డాగా మారింది సీసాముక్క ల తో ఇదో తిప్పల వ్యవసాయ మార్కెట్ యాజమాన్యం ఇకనైనా స్పందిచాలని కోరుతున్న స్థానిక రైతులు.



వ్యవసాయ మార్కెట్ యార్డులో పిచ్చి మొక్కలతో పేరుకుపోయింది మార్కెట్ యార్డ్ పట్టించుకోవాలి వడ్లు మార్కెట్ కి వచ్చే సమయానికి సిద్ధంగా లేని మార్కెట్ యార్డ్ తక్షణమే చర్యలు తీసుకోవాలి

**యువ వ్యవసాయ రైతు ఆవుల సాయి**

## నాటక కళా విజేతలను ఘనంగా సత్కరించిన కాంగ్రెస్ నాయకులు



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ఇటీవల తెనాలిలో ప్రముఖ సినీ సంభాషణ రచయిత బుర్ర సాయి మాధవ్ ఆధ్వర్యంలో కళల కాణాచి సంస్థ వారు నిర్వహించిన జాతీయస్థాయి పద్య నాటక పోటీలలో ఉత్తమ తృతీయ ప్రదర్శన,ఉత్తమ దర్శకుడు(డాక్టర్ నిభానుపూడి సుబ్బరాజు),ప్రత్యేక జ్యూరీ(చింతామణి పాత్రకు) బహుమతులు పొందిన మధిర కళాకారులు డాక్టర్ నిభానుపూడి సుబ్బరాజు,చిలువేరు శాంతయ్య, కిషోర్ రెడ్డి,నరాల సాంబశివారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మిరియాల రమణ గుప్తా కళాకారులకు సహాయ సహకారాలు అందించడానికి ముందుంటానని తెలియజేశారు.మధిర మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు మధిరలో కళా ప్రదర్శనల ఏర్పాటుకు సహకరిస్తారని ప్రోత్సహించారు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు,బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య,పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్,మధిర నియోజకవర్గం,ఖమ్మం జిల్లాలోని కళాకారులు పాల్గొన్నారు.

# సిజెఐ పైన దాడి దేశద్రోహమే ...






మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 13 హైదరాబాద్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పైన దాడి చేసిన రాకేష్ కిషోర్ పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల హనుమకొండ జిల్లా ఇన్చార్జ్ కందుకూరి సోమన్న మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ మాట్లాడుతూ జస్టిస్ బి ఆర్ గవాయి గారి మీద కోర్టులో జరిగిన దాడిని కేవలం అది ఆయన మీద జరిగిన దాడిగా కాకుండా యావత్తు భారతదేశంలో ఉన్న దళితుల మీద జరిగిన దాడిగా భారత రాజ్యాంగం మీద జరిగిన దాడిగా ఈ భారత దేశ న్యాయ వ్యవస్థ మీద జరిగిన దాడిగా చూస్తున్నట్టు ఆయన తెలిపారు. అనంతరం సుప్రీంకోర్టులో సీజేఐ మీద దాడి చేసిన వ్యక్తి పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి దాడులు మళ్లీ పునరావృతం కాకుండా ఉండడం కోసం బలమైన చట్టాలు తేవాలని విజ్ఞప్తితో కూడిన వినతి పత్రాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కి అందచేశారు.ఈ కార్యక్రమంలో .ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షుడు బండారి సురేందర్ మాదిగ ,ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ ,ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు ఆరేపల్లి పవన్ మాదిగ ,అక్కెనకుంట వెంకటస్వామి మాదిగ ,నద్దునూరి రఘు మాదిగ ,నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బీసీ హక్కులకై పోరాటం..
# పల్నాటి యాదయ్య

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 13:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో.. బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సమావేశంలో పల్నాటి యాదయ్య మాట్లాడుతూ... బీసీలకు 42% రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15వ తేదీన శంషాబాద్ లో నిరసన కార్యక్రమం చేయబోతున్నట్టుగా తెలియజేశారు ఈ యొక్క నిరసన కార్యక్రమానికి సిపిఐ పార్టీ ప్రజా ప్రతినిధులందరూ బీసీ సంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ యొక్క నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు

# ఇరుగు లేనినా కు జన్మదిన
# శుభాకాంక్షలు



మన సాక్షి గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మండల పరిధిలో గల వంగవీడు గ్రామం స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ ఇరుగు పుల్లారావు - కవిత దంపతుల గారాలపట్టి లెనినా జన్మదిన వేడుకలను వారి గృహమునందు కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మన సాక్షి గొంతుక న్యూస్ మధిర ఆర్సి ఇంచార్జ్ మంద అశోక్,దర్శి రమేష్-రాజేశ్వరి దంపతులు,చెరుకూరి సురేష్ సోలోమి దంపతులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మాగి ముఖేష్ కు ఘన సన్మానం...



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్హైదరాబాద్ రవీంద్రభారతి లో ఆదివారం జరిగిన సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టిఐ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిషనర్ పీ.వీ శ్రీనివాసరావు మరియు ఆర్టిఐ వ్యవస్థాపకులు జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ చేతుల మీదగా మాగి ముఖేష్ కు ఘన సన్మానం జరిగింది.ఈ కార్యక్రమంలో బోనకల్ మండలం అధ్యక్షుడు మాగి ముఖేష్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ అధికారులకు ఎవరైనా అన్యాయం జరిగిందని తెలిసినచో సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం తెలుసుకొని వారికి న్యాయం జరిగే విధంగా పనిచేస్తానని అన్నారు. మండల స్థాయిలో అన్యాయాన్ని అరికట్టే విధంగా ఆర్డీఐ ని ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని సామాన్యులకు ఆర్టిఐ గురించి పూర్తిగా అవగాహన కల్పిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టిఐ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపకులు మరియు జాతీయ అధ్యక్షులు చంటి ముదరాజ్,జాతీయ కార్యదర్శి మల్లెం వెంకటేష్ గౌడ్,జాతీయ ఉపాధ్యక్షులు కట్టేకుల గోపినాదం, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి యారా కార్తీక్ రెడ్డి, చింతల కృష్ణ, కండె సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సాంకేతిక
# నిపుణులుగా మునిగే సురేష్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:ఈనెల 15 నుండి 19 వరకు జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే 23 సంవత్సరాల జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జనగామలోని స్కాలర్స్ గ్రామర్ హై స్కూల్ కు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న మునిగే సురేష్ ఎంపికయ్యారు.గతంలో కూడా సురేష్ ఎన్నో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు సాంకేతికులుగా పనిచేయడం జరిగింది.వీరి ఎంపిక పట్ల పాఠశాల డైరెక్టర్ తుమ్మ నీరజ జగన్మోహన్ రెడ్డి,ప్రిన్సిపల్ శ్రీమతి తోట మంజుల,జనగామ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్ది వెంకటనారాయణ గౌడ్, కార్యదర్శి గంగిశెట్టి మనోజ్ కుమార్,కోశాధికారి ఆవుల అశోక్,తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు గోరే సింగ్,కోశాధికారి కొండా రవి, వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు

## బిఅర్ఎస్ కాంగ్రెస్ పార్టీల నాయకులు
# సిపిఎం పార్టీలో చేరిక



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండలంలోని ధర్మన్న గూడా గ్రామంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు తిరిగి మాతృ సంస్థ ఐన సిపిఎం పార్టీలో సోమవారం ఇబ్రహిం పట్నం పాషా నరహరి స్మారక కేంద్రంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆలం పల్లి నర్సింహా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య సమక్షంలో బిఅర్ఎస్ మండల నాయకులు జె ఆనంద్, గ్రామ నాయకులు ఎం మధు, ఎం నర్సింహ, అర్గే నర్సింహ, ఎం యాదయ్య , నీళ్ల నర్సింహా లకు జండాలు కప్పి సిపిఎం పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి యాదయ్య మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలే ఎజెండాగా పని చేస్తూ ప్రజా పోరాటాల సారధి సిపిఎం పార్టీలోకి రావడం చాలా సంతోషమని అన్నారు. గతంలో సిపిఎం పార్టీలో ఉన్నా కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీ సిపిఎం పార్టీని దెబ్బ తీయడం కోసం అనేక ఆశలు చూపి పార్టీలో చేర్చుకున్నారు. వారు తప్పుదిద్దుకొని ఎన్నటికైనా సిపిఎం పార్టీ ప్రజల పక్షాణ ఉండి పోరాడుతుందని, కష్ట జీవులకు కార్మికులకు, రైతులకు,సమస్త సమస్యల పరిస్కారం కోసం ఎర్ర జండా అండగా ఉండి పోరాటం చేస్తుందని, సిపిఎం పార్టీనీ బలోపేతం చెయడం కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శి వర్గ సభ్యులు జంగయ్య, చందు మండల నాయకులు, బాల్ రాజ్ ,మండల మాజీ వైస్ ప్రసిడెంట్ ఎం శ్రీమన్నారాయణ,తావు నాయక్, జంగయ్య, శాఖ కార్యదర్శి పి రమేష్, రాములు, గోపాలకృష్ణ, శ్రీశైలం, కోటయ్య, హన్మంతు, నందిశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## పాశం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని వీడి
# బీఆర్ఎస్ లో చేరికలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండలం చింతగూడెం గ్రామపంచాయతీ శాఖాజిపురం గ్రామానికి చెందిన దేవరకొండ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గంగుల ఓంకారం యాదవ్,పేర్ల వెంకట్ రెడ్డి, అందుగుల లింగయ్య కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి సోమవారం పాశంవారి గూడెం లోని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి నివాసంలో పాశం గోపాల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.వారికి పాశం గోపాల్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా వెన్నంటి ఉండి ఆదుకుంటానని,త్వరలో బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కూనూరు సైదిరెడ్డి, పోలబోని బిక్షం,పేర్ల జైపాల్ రెడ్డి, అమరవాది ఇస్తారి,బోడ సురేష్, చిర్రబోయిన వెంకటయ్య, అందుగుల వెంకటయ్య,సన్నాయి ల వెంకటయ్య,అమరవాది రమేష్,గిరి సత్తయ్య,ఆరేపల్లి శ్రీశైలం,చిన్న తదితరులు పాల్గొన్నారు

మన సాక్షి గొంతుక

మంగళవారం14అక్టోబర్2025



# అంగన్ వాడీ కేంద్రంలో పోషన్ మహోత్సవం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: మండలంలోని గానుగుపహాడ్ గ్రామంలో ని అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ శ్రీదేవి ఆధ్వర్యంలో పోషక మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బారసాల,శ్రీమంతం,అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డా. మహేష్,ఏఎన్ఎం శారద,ఆశా వర్కర్ ఇందిర,ఆయా మహబూబ,గర్భిణీలు, తదితరులు పాల్గొన్నారు.



జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియలలో భాగంగా జనగామ జిల్లా కు వచ్చిన అబ్జర్వర్ పట్నాయక్ ను మరియు ఎమ్మెల్యే శంకరయ్య కలసి కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులుగా తనకు అవకాశం కల్పించాలని కోరి తన బయోడేటా ను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా నాయకులు ఉడత రవి యాదవ్.

**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ టౌన్:**



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:పట్టణంలోని 20వ వార్డు కు చెందిన కర్రె యాదగిరి కి 30,000 రూపాయల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసరం వార్డు మాజీ కౌన్సిలర్ జుకంటి లక్ష్మి శ్రీశైలం, వార్డు అధ్యక్షులు దావేర రాజు,ప్రధాన కార్యదర్శి జాయ శ్రీశైలం తదితరులు లబ్ధిదారునికి చెక్కు అందిచడం జరిగింది.

# భారీ వర్షాలతో గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా మండలంలో గతరాత్రి సుమారు మూడు గంటల పాటు భారీ వర్షం కురవడంతో మండలంలోని అన్ని గ్రామాల్లో చెరువులు, కుంటలు అలుగు పోస్తున్నాయి. పలు గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. కోనాయిగూడెం నుండి జిన్నాయిచింత వెళ్లే రోడ్డు కొట్టుకుపోయింది. కోనాయిగూడెం దగ్గర రాకపోకలకు అంతరాయంగా మారింది,గతంలో ఇక్కడ మరమ్మతుల కోసం అక్కడి ప్రదేశంలో గూనలు ఉంచగా కొందరు దొంగచాటుగా ఆ గూణలను తరలించకుపోయారు, దయచేసి ప్రభుత్వం వెంటనే స్పందించి కోనాయిగూడెం గ్రామ పరిధిలోని కాలువ దగ్గర వెంటనే రోడ్డు మరమ్మతులు చేయగలరని గ్రామస్తులు కోరుకుంటున్నారు

# దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ఎంఆర్పిఎస్ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ కందిగట్ల విజయ్ మాదిగ మరియు విహెచ్పిఎస్ జాతీయ మహిళా అధ్యక్షురాలు భవాని చౌదరి, ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ,ఎంఎస్పి ఖమ్మం జిల్లా అధ్యక్షులు తూరిగంటి అంజయ్య మాదిగలు మాట్లాడుతూ అక్టోబర్ 7, 2025 న భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాలు పడడాన్ని నిరసిస్తూ ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగరికమైంది.ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి,రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురి చేసిందని.దళిత పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసిందని అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు.దళితుడైన బిఆర్ గవాయి సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి. అందుకే అహంపూరితంగా ఈ దాడికి తెగపడ్డారని,ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి అని డిమాండ్ చేశారు.అలాగే దాడికి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని కోరారు.అందుకోసం సుప్రీం కోర్టులో అనుభవం కలిగిన ప్రజస్వామిక దృక్పథం కలిగిన రిటైర్డు జడ్జీలను దర్యాప్తు కోసం నియమించాలి.ఈ డిమాండ్లను తక్షణమే పరిగణలోని తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నాం అని ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారీగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు, ప్రజాస్వామిక వాదులు.

# జిల్లా కలెక్టరేట్ ఏవో కి వినతి పత్రం అందజేసిన నాల్గవ తరగతి ఉద్యోగలు



జగిత్యాల జిల్లా అక్టోబర్ 13 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్) జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కి నాల్గవ తరగతి ఉద్యోగాలు సోమవారం వినతి పత్రం ద్వారాప్రభుత్వ ఉద్యోగలు, ఉద్యోగ సంఘాలు, ప్రభుత్వంచే గుర్తించబడి జిల్లా స్థాయి సివిల్ సర్వీస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ శాశ్వత సభ్యత్వం కలిగి ఉండాలి అన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగే అధికారిక సమావేశాలకు అర్హత కలిగి ఉన్న తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం అనుబంధ జిల్లా శాఖ జగిత్యాల జిల్లా కార్యవర్గం కాలపరిమితి ఈ నెల 19 వ తేదీతో ముగియనున్నందన కేంద్ర సంఘం ఆదేశాల మేరకు గత నెల 14 వ తేదీ నుండి ఎన్నికల ప్రక్రియ ప్రారంభించబడిది జిల్లా సంఘం సంఘ కార్యాలయం యందు జిల్లా సంఘం అధ్యక్షులు బి.చంద్రయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కౌన్సిల్ సర్వసభ్య సమావేశములో 2025 2028 మూడు (3) సంవత్సరములకు నూతన కార్యవర్గమున ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఇందుకు సంబంధించిన ఎన్నికల ప్రొసీడింగ్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి కె.గంగాధర్ జిల్లా కలెక్టర్లతో పాటు జిల్లా స్థాయి అధికారులందరికి పంపినట్లు జిల్లా సంఘం అధ్యక్షులు బి.చంద్రయ్య, కార్యదర్శి,ఎల్ల వేణు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.నాల్గవ తరగతి ఉద్యోగుల శాశ్వత నియామకాలను ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, ఔట్ సోర్సింగ్ పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, కారుణ్య నియామాల విషయంలో 5% నిష్పతి విధానాన్ని ఎత్తివేయాలని, నిత్యావసర వస్తువుల కొనునుగోలు శక్తి పడిపోయిందని, ఉద్యోగులకు ఇవ్వవలసిన కరువు భత్యం ఇవ్వాలని, విద్యార్హతలున్న నాల్గవ తరగతి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని, సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, పలు తీర్మానాలను ఆమోదించినట్లు వారు వినతి పత్రం ద్వారా తెలిపారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్నావారుబొమ్మకంటి చంద్రయ్య అధ్యక్షులు,వీరయ్య వైస్ ప్రెసిడెంట్,ఎల్ల వేణు,కార్యదర్శినాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి షబ్బీర్ అలీని కలిసిన నవీన్ యాదవ్..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 13 హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి మొహమ్మద్ షబ్బీర్ అలీని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎన్నికల వ్యూహం, అభివృద్ధి కార్యక్రమాలపై ఇరువురు నేతలు చర్చించారు. షబ్బీర్ అలీ నవీన్ యాదవ్ కి పూర్తి మద్దతు తెలుపుతూ, యువ నాయకుడిగా ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవాలని ఆకాంక్షించారు.నవీన్ యాదవ్ కాంగ్రెస్ సీనియర్ నేతల ఆశీస్సులు, సూచనలు తమకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మన సాక్షి గొంతుక గోదావరిఖని ఫర్టిలైజర్ సిటీ.పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి స్థానిక పాత 14వ డివిజన్ లక్ష్మీపురం లో మున్సిపాల్ అధికారులతో మాట్లాడి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు,ఎర్రగుంట చెరువు పైన ఫార్మషన్ రోడ్ మరియు కొత్తగా గ్రామా పంచాయతీ లోని ఇందిరమ్మ కాలనీ లో కరెంట్ పొల్ల పనులను ప్రారంభించడానికి పనులను పర్యవేక్షించిన రామగుండం మున్సిపాల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి గారువీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుల సతీష్. కన్నూర్ శంకర్. బడుగు శ్రీనివాస్. శ్యామ్. రాకేష్ మానాల ప్రభాకర్ మాధవరావు సత్యనారాయణ గౌస్..వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు

# బోనకల్ రైతు పాడి గేదెల చోరీ


మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ బోనకల్ మండలం కలకోట గ్రామానికి చెందిన తోటపల్లి గురవైపు చెందిన రెండు పాడి గేదలను దొంగలు రాత్రి ఎత్తుకెళ్లారు. గేదెల విలువ సుమారు 1.50 లక్షలు ఉంటుందని కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ పోషణ వాటితోనే ఆధారపడి ఉంటుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇసుక ర్యాంపు మీదుగా వ్యాన్లో తీసుకెళ్ళినట్లు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై బోనకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు నమోదు చేశారు.

# హాలియా హైస్కూల్లో అవగాహన సదస్సు




మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏడుకొండలు అనుమల ప్రాజెక్ట్ హాలియా సెక్టార్ పరిధిలో జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ ఎం ఆర్ సి లో కిశోర బాలికలకు మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది, కిశోర బాలికలు తీసుకోవాల్సిన పోషకాహారము పరిశుభ్రత సరైన త్రాగునీరు గురించి, కిశోర బాలికలలో రక్తహీనత రావడానికి గల కారణాలు వివరించడం జరిగింది, రక్తహీనత లేకుండా రోజు ఐరన్ సంబంధించిన ఆహార పదార్థాలు తీసుకోవాలని అలాగే పరిశుభ్రత పాటించాలని 18 లోపు బాల్య వివాహాలు చేసుకోరాదని , అక్రమ రవాణా ఫోక్సు చట్టం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కే రమాదేవి, స్కూల్ హెచ్ఎం ,కే.వెంకట్ రమణారెడ్డి. స్కూల్ టీచర్స్ మాధవి, ముజీబ్,కల్పలత, అంగన్వాడీ టీచర్స్, వజ్రమ్మ,విజయలక్ష్మి, నర్మద, పుష్ప కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.


# పొంగుతున్న శ్రీరామ్ నగర్ (బడాయి గడ్డ) వాగు



మన సాక్షి ప్రతినిధి ఏడుకొండల తిరుమలగిరి సాగర్ మండలం నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండల పరిధిలో శ్రీరాము నగర్ దీనినే బడాయి గడ్డ అని కూడా పిలుస్తారు ఇది తిరుమలగిరి నుండి హాలియా కు వెళ్లే మార్గ మధ్యలో ఉండేది ఒక చిన్న గ్రామం అయితే ఈ గ్రామం మీదిగా నిత్యం రద్దీగా ఉంటూ వాహనాలు నడుస్తూ ఉంటాయి. ఎప్పుడైతే తిరుమలగిరి మండలం గా ప్రకటింపబడిందో ఇంకా వాహనాల రద్దీ పెరిగి జనసంచారం కూడా పెరుగుతూ ఉండేది ఈ తిరుమలగిరి మండలం కింద అనేకమైనటువంటి గ్రామాలు ఉన్నాయి ఈ గ్రామాల నుంచి కూడా అనేకమంది ప్రజలు నిత్య అవసరాల కొరకు ప్రయాణాలు చేస్తూ ఉంటారు అయితే ఈ మార్గమధ్యంలో ఉన్నటువంటి బడాయి గడ్డ మీదిగా నిత్యము రద్దీగా ఉండే తిరుమలగిరి టు హాలియా హాలియా టు రాజవరం నిత్యం రద్దీగా ఉంటూ వాహనాలు నిత్యం తిరుగుతున్నటువంటి ఏరియా ఈ యొక్క బడాయి గడ్డ, ఈ వాగు పొంగుతున్న వాడడం వల్ల ప్రజలు గ్రామవాసులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు దీని అధికారులు నాయకులు దృష్టిలో పెట్టుకొని కొంచెం మరమ్మతులు చేయాలని గ్రామ వాసులు విజ్ఞాపన చేస్తున్నారు

### ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని ( డి సి సి )

# ఎంపికపై అభిప్రాయ సేకరణకు కాంగ్రెస్ నాయకులు హాజరవ్వాలి



తిరుమలాయపాలెం అక్టోబర్ 14 //మనసాక్షిగొంతుక//తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఆహ్వానం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని (డీసీసీ) ఎంపికపై అభిప్రాయ సేకరణ కొరకు మంగళవారం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ రెడ్డిపల్లిలోని అమ్మ ఫంక్షన్ హాల్లో ఖమ్మం తిరుమలాయపాలెం మండల బ్లాక్ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు బెల్లం శ్రీనివాస్ తెలిపారు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని (డీసీసీ) నియామక ప్రక్రియలో భాగంగా అభిప్రాయ సేకరణకు ఏఐసీసీ ఆదేశాలు, పీసీసీ సూచనల మేరకు పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ,తిరుమలాయపాలెం మండలాలకు చెందిన బ్లాక్ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం ఈ నెల 14వ తేదీ మంగళవారం (రేపు) ఉదయం 10 గంటలకు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డిపల్లిలో గల అమ్మ ఫంక్షన్ హాల్లో జరుగుతుంది. ఈ సందర్భంగా ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తప్పనిసరిగా హాజరై తమ అభిప్రాయాలను తెలియజేయవలసిందిగా కోరుతు కాంగ్రెస్ నాయకులు హాజరుకావాలని ఆయన తెలిపారు .




# వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలి



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట, నారాయణపురం, బసిరెడ్డిపల్లి, కొడువటూరు గ్రామాలలో ఐకెపి వద్ద కొనుగోలు సెంటర్లను బచ్చన్నపేట,మండల ఏపిఎం రవి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని రైతులందరూ ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు ఏ గ్రేడ్ వరి ధాన్యం, 2389, బి గ్రేడ్ వరి ధాన్యం, 2369, రూపాయలు, ఐకెపి సెంటర్లలోనే ధాన్యాన్ని విక్రయించాలని, దళారుల చేతిలో రైతులు మోసపోకూడదని, బచ్చన్నపేట మండలంలోని ఐకెపి సెంటర్లలో, ఎక్కడ ఎలాంటి సమస్య లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు డబ్బులు చెల్లిస్తామని సన్న వరి ధాన్యానికి బోనస్ కూడా వర్తిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో, సీసీ జిల్లా అధికారి ఎన్ ,సదానంద్, సిసి నరసింహులు, యాదగిరి, మండల సమైక్య అధ్యక్షులు స్వప్న, వివో ఏ గంగం వాని, కమల, ఇందిరా గ్రామ ఐక్య సంఘం అధ్యక్షులు గద్ద సుధారాణి, సీఏ మాధవి, కార్యదర్శి,గౌర్రె జయ, వివో ఏ కమిటీ మెంబర్ నవనీత, సంధ్య ,ఎల్లమ్మ, మహిళా సంఘం అధ్యక్షురాలు కల్పన, సంధ్య, రజిత, పద్మ, చంద్రవ్వ, రైతులు తదితరులు పాల్గొన్నారు.


# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే..




మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలంలో బచ్చన్నపేట ఐకేపీ సెంటర్, తమ్మడపల్లి గ్రామంలో పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూనీటి యాజమాన్యంపద్ధతులనుప్రభుత్వంపట్టించుకోవడం లేదు. దయచేసి చెరువులను నింపండి.వాటినికొనసాగించండిఅన్నారు.అలా చేస్తే మనకు రెండు పంటలు కూడా బ్రహ్మాండంగా పడతాయి. 2023 వరకు ఎలా అధిక దిగుబడులు వచ్చాయో, మళ్లీ ఆ స్థాయిలో పండించాలంటే రైతులకు 24 గంటల కరెంట్ ఇవ్వాలి అని సూచించారు. సన్న వడ్ల బోనస్ వెంటనే ఇవ్వాలి, అలాగే దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలి, అని డిమాండ్ చేశారు.అలాగే ఐకేపీ సెంటర్లలో రైతులకు అధికారులు పూర్తి సహకారం అందించాలని,తరుగు ఎక్కువగా తీయకూడదని,వడ్లు మెచ్యూర్‌గా ఉంటే ఒక్కరోజులోనే తరలించేలా చూడాలని అధికారులును సూచించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ రాధా, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, శివకుమార్ గౌడ్, సీఈవో బాలస్వామి, అజీమ్, తమ్మడపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కంసాని సిద్ధారెడ్డి, షబ్బీర్, జావీద్, గంధ మల్ల నరేందర్, సోషల్ మీడియా కన్వీనర్ కర్ణాకర్ రెడ్డి, చింతల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ఆవరణలో ఇరు వర్గాల ఘర్షణ

## అడ్డు పోయిన హెడ్ కానిస్టేబుల్ కు రక్త గాయం




తిరుమలాయపాలెం అక్టోబర్ 14//మన సాక్షి గొంతుక // ప్రేమించుకుని పెళ్లి చేసుకున్న కొత్తజంట రక్షణ కొరకు తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ కు రాగా ఇరు వర్గాల ఘర్షణలో హెడ్ కానిస్టేబుల్ కు గాయాలైన సంఘటన సోమవారం సాయంత్రం జరిగింది పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని గోల్ తండా గ్రామానికి చెందిన కీర్తన మహబూబాద్ జిల్లా డోర్నకల్ మండలం వందనాలపాడు గ్రామ శివారు కొత్త తండా కు చెందిన నవీన్ ప్రేమించుకుని పెండ్లి చేసుకుని సోమవారం తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ కు రాగా పోలీస్ స్టేషన్ ఆవరణలో అమ్మాయి బంధుమిత్రులు అబ్బాయి బంధుమిత్రులు ఇరు వర్గాలు ఘర్షణ పడుతుండగా తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ లో విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ గుగులోత్ బాలు వారిని విడదీయటానికి వెళ్ళగా ఖమ్మం రఘునాథపాలెం మండలం వి వి పాలెం గ్రామానికి చెందిన ఆంగోత్ వివేక్ గుగులోతు నవీన్ గుగులోత్ మాజీ అనువారు హెడ్ కానిస్టేబుల్ బాలును గోడకు నెట్టు వేయడంతో తలకు రక్త గాయం అయిందని హెడ్ కానిస్టేబుల్ గుగులోత్ బాలు ఫిర్యాదు మేరకు తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

